---

పల్లవి: అందం నీలో ఉందని అది అందుకునే వీలుందని
తొందర చేసెను హృదయం తొలి పందెం వేసెను పరువం II 2 II

చ.విరబూసిన కలువల కనులు అరమూసిన అది ఒక అందం
చిరుగాలికి  నల్లని కురులు చెలరేగిన అది ఒక అందం
ఆ పెదవుల దాచిన నవ్వే అందాలను దోచిన అందం II పల్లవి II

చ.పచ్చని ఆ తీగెకు అందం పందిరి కొస లందిననాడే
కదలే సెలయేటికి అందం కడలిలోన చేరిన నాడే
నామేనికి నిజమవు అందం నీదానిగ నిలిచిన నాడే నీదానిగ నిలిచిననాడే ||పల్లవి||

www.telugulyrics.org



Contributed By: Yashodhara Rupakula